మద్యం టెండర్లకు స్పందన కరువు..



- గడువు సమీపిస్తున్నా వ్యాపారుల నుంచి స్పందన కరువు
- గతంలో పోల్చితే భారీగా తగ్గిన దరఖాస్తులు
- విస్తృత ప్రచారం కల్పిస్తున్నా కానరాని ఫలితం
- చివరి రెండు రోజులపైనే అబ్కారీశాఖ ఆశలు

మంచిర్యాల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): వైన్ షాపు టెండర్లకు నోటిఫికేషన్ విడుదలై 15 రోజులు కావస్తున్నా ఆశించిన మేరకు స్పందన రావడం లేదు. టెండర్లు వేసేందుకు వ్యాపారులు ముందుకు రాక పోవడంతో టెండరింగ్ ప్రక్రియ బోసి పోతోంది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30 తో ముగియనుంది. దీంతో 2025-2027 సంవత్సరానికి గాను కొత్త లైసెన్సుల జారీకి ప్రభుత్వం గత నెల 25న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, లక్షెట్టిపేట ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 73 ఏ4 మద్యం షాపుల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించగా మరునాడు నుంచి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు.

పెరిగిన దరఖాస్తు రుసుము...

మద్యం షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారులు గతంలో కంటే అధికంగా దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. రెండేళ్ల కాలపరిమితితో ఒక్కో షాపునకు దరఖాస్తు చేసేందుకు రూ. 3 లక్షల నాన్ రిఫండబుల్ ఫీజును ప్రభుత్వం నిర్ణయించింది. గత మద్యం పాలసీలో దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు ఉండగా, ఈసారి అదనంగా లక్ష రూపాయలను పెంచింది. జిల్లాలో మద్యం వ్యాపారం లాభసాటిగా ఉండటం, ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించడంతో లిక్కర్ వ్యాపారులు దుకాణాల కోసం పోటీపడే అవకాశాలు ఉంటాయనే భావనలో అబ్కారీశాఖ ఉంది. అందుకు భిన్నంగా వ్యాపారుల నుంచి ఆశించిన స్పందన లేక పోవడంతో దరఖాస్తుల సంఖ్య పెంచేందుకు ఎక్సైజ్ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో అబ్కారీశాఖ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రచారం చేపడుతోంది. కాగా దరఖాస్తుదారులకు లక్కీ డ్రా నిరవిజేతల కొత్త దుకాణాలకు లైసెన్స్ కాలపరిమితి డిసెంబరు 1వ తేదీ నుంచి ప్రారంభమై 2027 నవంబరు 30 వరకు అమలులో ఉండనుంది. డిసెంబరు ఒకటవ తేదీ నుంచే దుకాణాల్లో మద్యం విక్రయాలు జరిపేందుకు అవకాశం ఉంది.

ఇప్పటి వరకు వచ్చింది 14 దరఖాస్తులే....

వైన్ షాపుల టెండర్లలో పాల్గొనదలిచే వ్యాపారులు గత నెల 26 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ ముగియగానే, సంబంధిత వ్యాపారుల సమక్షంలో అదే నెల 23వ తేదీన లక్కీ డ్రా నిర్వహించి దుకాణాల లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. మరో పది రోజుల్లో దరఖాస్తు గడువు ముగియనుండగా..

(తరువాయి 7లో)

వైన్‌షాపులకు దరఖాస్తు చేసుకోవాలి...



గత మద్యం పాలసీతో పోల్చితే ఈసారి దరఖాస్తు ప్రక్రియ సులబంగా ఉండగా, లైసెన్సు ఫీజు చెల్లింపు వాయిదాలు కూడా సులభతరం అయ్యాయి. మరోవైపు ఎవరు ఎన్ని దరఖాస్తులు చేసేందుకైనా ప్రభుత్వం అనుమతినిచ్చింది. గతం లో ఈ విధానం అమలులో లేదు. ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసు కోవాలి. మరో పదిరోజులే గడువు ఉన్నందున వైన్ షాపుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వ్యాపా రులు ముందు కు రావాలి.

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్

13 నుంచి ప్రజావాణి కొనసాగింపు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలనేపథ్యంలో నిలిపి వేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13 నుంచి కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీదారులు, ప్రజలు గమనించి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రయ్య

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సమాచారహక్కు చట్టంపై అవగాహన అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సమీ కృత కలెక్టర్ కార్యాలయం భవన సముదాయంలో అధికారులు, ప్రజాసమాచార అధికారులతో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని తెలిపారు. ఆర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. సమా చారహక్కు చట్టం ప్రతి భారత పౌరు లకు వర్తిస్తుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చట్ట పరిధిని విస్మరించడం దురదృష్టకరం

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలనే సామాజిక బాధ్యత ప్రభుత్వం గుర్తించినప్పటికీ అందుకు చట్ట భద్రత చర్యలు లేకుండా రాజకీయ లాభాల కోసం బీసీ రిజర్వేషన్‌లను తెరపైకి తేవడం దురదృష్టకరమని సీపీఐ జాతీయ సమి తి సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలపై రాష్ట్ర ప్రభుత్వం సామాజికంగా ఆలోచన చేసిన మాట వాస్తవం అయినప్పటికీ చట్టపరిధిలో ఆలోచించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించిన పరిమితులను పట్టించుకోకుండా ప్రజల న్యాయ హక్కులను తుంగలో తొక్కుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్‌ల అంశాన్ని వాడుకోవడం ప్రజా స్వామ్యంపై దాడి అని, బీసీల హక్కులపై దౌర్జన్యం చేయడమేనని తెలిపా రు. దేశ వ్యాప్తంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించ కుండా కొత్త రిజర్వేషన్‌లు అమలు చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య పునాదులకు అద్దం పట్టిందని, ప్రభుత్వ నిర్ణయాలు చట్ట విరుద్ధమన్నారు. రాజ్యాంగ పరమైన సవరణలు చేపట్టి బీసీలకు చట్ట బద్ధ రక్షణ కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని పేర్కొ న్నారు. బీసీల హక్కుల సాధన కోసం సీపీఐ ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, కలీందర్‌ఆలీఖాన్, వెంకటస్వామి,చంద్రశేఖర్, చిప్ప నర్సయ్య, నగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా సంకట హర చతుర్థి

- స్వామివారికి ప్రత్యేక పూజలు..



గణపతి ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు

నస్పూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ లోని లక్ష్మి గణపతి దేవాలయంలో శుక్రవారం సంకట హర చతుర్థి సందర్భంగా స్వామి వారికి మహా హరిద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం షోడశ ద్రవ్యాభిషేకం, గణపతి, లక్ష్మి గ ణపతి హోమం, సాయంత్రం స్వామి వారికి పసుపుతో విశేష మహా హరిద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి దర్శించుకున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ రఘుపతి రావు తెలిపారు. చంద్రోదయం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులపై ప్రజలు తిరగబడుతున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 'అప్పుడే బాగుండే' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులపై ప్రజలు తిరగబడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ మాట్లాడుతూ అప్పుడే బాగుండే అంటే చెన్నూరు తహసీల్దార్ కార్యాలయం కూలగొట్టి అసంపూర్తి మార్కెట్ కట్టడమా అని, అప్పనంగా ఇసుక దందా చేయడం బాగుందా అని పేర్కొన్నారు. అలాగే కొందరు నాయకులు కాంగ్రెస్ కండువా వేసుకుని తాము కాంగ్రెస్ నాయకుల మని చెప్పుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. టౌన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, నాయకులు సుశీల్‌కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేష్, మల్లేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, అక్టోబరు10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాసంక్షేమం వైపు దూసుకెళ్తుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకనిధులు తీసుకొస్తానన్నారు. పట్టణంలోని రహదారులను సుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్

బీసీ సంఘాల రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న బీసీ సంఘాల నాయకులు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి) : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబీ చౌరస్తా వద్ద బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు వడ్డెపల్లి మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు గడిచినా బీసీలకు రావాల్సిన హక్కులు రాకపోవడం వల్ల వెనుకబడుతున్నారన్నారు. బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ గత ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకువచ్చారని, ఆ మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైన రెడ్డిలు బీసీలకు కల్పించిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లారని, కోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపారన్నా రు. ఈ తీర్పు బీసీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. కాం గ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్ర జలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు హైకోర్టుకు బీసీ రిజర్వేషన్లపై అభిప్రాయం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి లక్ష్మణ్, కర్ని శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు.

అధికార పార్టీ అండదండలతో కబ్జాలు

- మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్, అక్టోంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్‌లో గతంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములను అధికార పార్టీకి చెందిన నేత అండదండలతో కబ్జాల దందా కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నస్పూర్ శివారులోని సర్వే నంబరు 42లో గతంలో తహసీల్దార్, ఆదాయ పన్ను శాఖల కార్యాలయాలకు భూమి కేటాయించామన్నారు. కానీ అధికారపార్టీకి చెందిననేత అండదండలతో కోట్ల విలువైనా భూములను కాజేయాలని కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. సబ్‌స్టేషన్ అనుకుని టీఎస్‌జీ వోఎస్‌కు కేటాయించిన దాదాపు 30 గుంటల భూమిని చదును చేసి మట్టిపోసి విక్రయించే ప్రయత్నాలు సాగుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన భూములను కబ్జాదారులు కొల్లగొట్టేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోందన్నారు. కబ్జాదారులను గుర్తించ కుండా రెవెన్యూ, పోలీసులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని దివాకర్‌రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు కొందరు భయ భ్రాంతులకు గురిచేసే విధంగా కూల్చివేతలు చేసి ప్రజలను భయం గుప్పిట్లోకి నెట్టి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వహ యాంలో అనేక అభివృద్ధి పనుల చేపట్టి ప్రభుత్వకార్యాలయాలకు స్థలాలు కేటాయించిందన్నారు. కానీ ఇక్కడ ఎమ్మెల్యే ప్రజల ప్రయో జనాలను పక్కన పెట్టి కబ్జాలను ప్రొత్సహిస్తున్నారని ఆరోపించారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే భూదందా సాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం నస్పూర్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు కేటా యించిన భూములను కాపాడాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సమా వేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్య దర్శి మెరుగు పవన్ కుమార్, నాయకులు బండి రమేష్, వంగ తిరుపతి, రాజేంద్రపాణి, సురేందర్‌రెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, జనార్ధన్, జక్కుల కుమార్, తిరమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

మంచిర్యాల క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్కూల్‌గేమ్స్ ఫెడ రేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు సభాధ్యక్షులు, కన్వీనర్ సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈపోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 600పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్14, 17బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్ స్వామి, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్‌సెక్రెటరీ యాకుబ్, నిర్వాహకులు రాజయ్య, రాజన్న, మారయ్య పాల్గొన్నారు.



అథ్లెటిక్ పోటీలను ప్రారంభిస్తున్న సాంబ మూర్తి

చూసొద్దామా.. కవ్వాల్

- ప్రకృతి ప్రేమికులకు స్వాగతం పలుకుతున్న పచ్చని అడవి.. జంతువులు
- సఫారీలు పర్యటనకు అనుమతులు జారీ

7

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనాలు...

- ప్రారంభానికి నోచుకోక శిథిలావస్థకు చేరుకున్న భవనాలు

మందమర్రిటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ వ్యవసాయ గోదాముల ఎదురుగా ఉన్న ఆవరణలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్డు వృధాగా మారిపోయింది. దీని చుట్టూ పిచ్చి మొక్కలతో పాటు చెత్తా, చెదారం పెరిగిపోయింది. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో రూ. 35 లక్షలతో నిర్మించిన భవనం కూడా పిచ్చి మొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరిపోయింది. 204-15 సంవత్సరాల్లో వీటిని నిర్మించారు. గిడ్డంగుల శాఖ ఎదురుగా దాదాపు 10 గుంటల స్థలంలో నిర్మించారు. అదే విధంగా పోలీస్‌స్టేషన్ పక్కన దాదాపు 5 గుంటల స్థలంలో భవనం నిర్మించారు. ఈ భవనం ఎందుకు నిర్మించారో దేని కోసం నిర్మించారో కూడా అధికారుల వద్ద జవాబు లేదు. ఈ రెండు కూడా దేనికి రాకుండా పోతున్నాయి.అర్ధరాత్రి వేళ అసాంఘీక కార్యకలాపాలకు, మందు బాబులకు అడ్డాగా మారాయి. ఉన్నతాధికారులు ప్రొసీడింగ్ ఇస్తేనే షెడ్డు, భవనం నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ రెండు నిర్మించి 8 సంవత్సరాలు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. భవనంతో పాటు షెడ్డు కూడా నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఈ భవనం ఉన్నా అధికారులు కూడా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ భవనానికి కొద్ది దూరంలోనే కూరగాయల మార్కెట్ నిర్వహణ జరుగుతుంది. కూరగాయల విక్రయదారులకు షెడ్లు లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. కూరగాయల విక్ర యదారులకు ఈ షెడ్డు కేటాయిస్తే ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు. పట్టణ ప్రజలకు కూరగాయలు, ఇతర వస్తువులు కొనడానికి సులువుగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న భవనాన్ని ప్రభుత్వ హాస్టల్ కోసం కేటాయిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉండనుంది. బీసీ బాలికలు, ఎస్సీ బాలుర వసతి గృహాలు, గురుకుల పాఠశాలల హాస్టల్‌లు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఈ భవనాన్ని కేటాయిస్తే అద్దె రూపంలో ప్రభుత్వానికి ఆదాయం మిగిలే అవకాశాలున్నాయి. ఈ రెండింటిని వినియోగంలోకి తెచ్చేందుకు కార్మిక, గనుల శాఖ మంత్రి, అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా దాదాపు రూ. 50 లక్షలతో నిర్మించిన ఈ భవనం,



ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా నిర్మించిన షెడ్డు



పోలీస్‌స్టేషన్ పక్కన నిర్మించిన భవనం

ఆకాశానికి రంగులద్దినట్టు..



దండేపల్లి శివారులో సాయంత్రం సమయంలో సింధూరం రంగులోకి మారిన ఆకాశం

ఆకాశానికి సింధూరం పూసినట్లు.. నీలా కాశంలో మేఘాలకు రంగులు అద్దినట్లుగా కనిపిస్తోంది కదూ ఈ చిత్రాన్ని చూస్తే.. సంధ్యవేళలో అస్తమిస్తున్న సూరీడు సింధూరంలా మెరుస్తూ మాయమయ్యాడు. ఆకా శానికి రంగులు అద్దిపడమటి దిక్కును పరవశింపజేశాడు. దండేపల్లి మండల కేం ద్రంలో శుక్రవారం సాయంత్రం కనిపించిన చిత్రమిది.

- దండేపల్లి

కిరాణ దుకాణంలో చోరీ

నెన్నెల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మైలారం గ్రామంలోని కౌటారపు భీమన్నకు చెందిన కిరాణ దుకాణంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాదితుడి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుకాణానికి తాళం వేసి యజమాని కుటుంబీకులు మంచి ర్యాలకు వెళ్లారు. శుక్రవారం ఉదయం తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన పొరుగువారు ఫోన్ చేసి సమాచారం అందించారు. వారు వచ్చి చూసి చోరీ జరిగిందని గుర్తించారు. రూ. 3 వేల నగదు, రూ. 8 వేల విలువగల సామాన్లు ఎత్తుకెళ్లార ని బాధితుడు చెప్పాడు. నెన్నెల పోలీసు లకు ఫిర్యాదు చేయగా, ఎస్సై ప్రసాద్ సంఘ టన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పెద్దవాగులో ఒకరి గల్లంతు


మధుకర్(ఫైల్)

దహెగాం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం జిల్లా దహెగాం మండలం బోర్లకుంట గ్రామ సమీపంలోని పెద్దవాగు లో స్నానం చేస్తుండగా ఓ వ్యక్తి గల్లంత య్యాడు. బోర్లకుంట గ్రామానికి చెందిన జాడి కొండుబాయి అనే వృద్ధురాలు గురువారం మృతి చెందింది. శుక్రవారం రెండో రోజు కార్యక్రమాలకు ఆమె బంధువు అయిన జుమ్మిడి మధుకర్(45) గ్రామస్థులతో కలిసి హాజరయ్యాడు. స్నానం చేయడానికి పెద్దవాగులోకి మధుకర్ దిగాడు. అతడు స్నానం చేస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. గమనించిన గ్రామస్థులు తహసీల్దార్, ఎస్సైకి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎస్సై విక్రమ్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో రాత్రి వరకు గాలింపు చేపట్టినా ఆచూకీ లభించలేదు. చీకటి పడడంతో గాలింపు నిలిపివేశారు. శనివారం ఉదయం గాలింపు చేపడుతామని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై విక్రమ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి నంబరు కేటాయింపులో అక్రమాలు



నిబంధనలు పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది

ఫిర్యాదులు చేసినా చర్యలు కరువు

కాగజ్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఇంటి నంబర్ల కేటాయింపు అక్రమ దందా కొనసాగుతోంది. పట్టించుకోవాల్సిన అధికారులు మీనమేషాలెక్కిస్తుండడంతో కింద స్థాయి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. గతంలో ఈ విషయంలో పట్టణానికి చెందిన పలువురు జిల్లా స్థాయి అధికారులతో పాటు వరంగల్ ఆర్‌జేడీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశారు. కేవలం విచారణ జరిపారు. ఇంటి నంబర్లు కేటాయించిన వారిపై ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం చర్చనియాంశమైంది.

ఇదే అదనుగా భావించిన కొంత మంది దళారులతో ఈ వ్యవహారం నడిపించి నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నంబర్లను కేటాయిస్తున్నారు. ఇంటి నంబర్ల కేటాయింపు తర్వాత ఎలాంటి ఫిర్యాదులు రాక పోవడంతో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్మకాలు సాగించి సొమ్ము చేసుకుంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీకి చెందిన మెంగినేని లక్ష్మి తనకు ఇంటి నంబరు కేటాయింపు ఇప్పుడు వివాదస్పదమైంది. 2022లో ఇంటి నంబరు కోసం దరఖాస్తు చేసుకోగా, అప్పటి అధికారులు ఇందుకు అసెస్‌మెంటు నంబరు 1097014860ను కేటాయించారు. పలు ఫిర్యాదులు రావడంతో ఈ నంబరును రద్దు చేశారు. తాజాగా మళ్లీ ఇంటి నంబరు కేటాయింపు చేయడం ఇప్పుడు కొత్త అసెస్‌మెంట్ 109 7016096 కేటాయిస్తు ఉత్తర్వులు ఇచ్చారు.

గతంలో ఇంటి నంబరును రద్దు చేసిన తర్వాత తాజాగా మళ్లీ ఎలా కేటాయించారన్న విషయంలో పలువురు వరంగల్ రీజినల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీ నుంచి ఎన్ని నంబర్లు కేటాయించారు. నిబంధను పాటించారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు డిమాండు చేశారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన జగదీష్ అనే వ్యక్తికి సంబంధించి ఖాళీ స్థలంలో 2022లో మున్సిపాల్టీ నుంచి ఇంటి నంబరు కేటాయించారు. తమ భూమిలో ఎలా ఇంటి నంబర్లు కేటాయిస్తారని నేరుగా మున్సిపల్ ఆర్‌జేడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై కూడా విచారణ జరిగింది. ఆ తర్వాత ఇంటి నంబర్లను రద్దు చేశారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట..

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ఖాళీ స్థలం తమదేనని ఇంటి నంబరు కేటాయించాలని లక్ష్మి అనే మహిళ అలాగే 2022లో దరఖాస్తు చేసుకున్నది. అధికారులు ఇంటి నంబరు కేటాయించారు. వాస్తవం గా ఈ భూమి మున్సిపాలిటీది కావడం విశేషం. స్థానిక నాయకులు సీడీ ఎంఏ అధికారి హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేయడంతో పూర్తి విచారణ జరిపి వీటిని రద్దు చేశారు. అనంతరం మున్సిపల్ అధికారులు ఖాళీ స్థలం మున్సిపాల్టీదని బోర్డు పెట్టడం గమనార్హం. ఇంత జరుగ తున్నా కూడా ఇంటి నంబర్ల కేటాయింపుపై విచారణ జరిపి అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకోవడం పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దందాపై గట్టి నిఘా పెట్టి నిబంధనలు పాటించని అధికారులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాల ని కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌ను వివరణ కోరగా ఇంటి నంబర్ల కేటాయింపుపై తాము నిబంధనల మేరకే చేస్తున్నామని తెలిపారు.



కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయం

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఈవో దీపక్ తివారి

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఇన్‌చార్జి డీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవితో కలిసి అన్ని ప్రభుత్వ యజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో పదో తరగతిపై కార్యాచరణ, నాణ్యమైన విద్యాబోధన, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయ పాలన పాటిస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచేలా కృషి చేయాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఏఐ, ఏఐఏ ఎక్స్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. విద్యా ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. యు డైస్ పోర్టల్‌లో పాఠశాలలకు, విద్యార్థులకు సంబంధించిన ప్రతీ అంశాన్ని నమోదు చేయాలని చెప్పారు. తరగతి గదిలో సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను కల్పించాలని అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల వైపు విద్యార్థులను ఇప్పటి నుంచి సన్నద్ధం చేయాలని అన్నారు. ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయ కర్త ఉదయ్‌బాబు, ఉద్ధవ్, హనుమంతు, దేవాజీ, మధుకర్, శ్రీనివాస్, అబిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జైపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాపూర్ సమీపంలో గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలి పారు. శెట్‌పల్లి బస్టాండ్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కిష్టాపూర్ గోదావరి నుంచి ఇసుకును తీసుకువస్తున్న ట్రాక్టర్ లను పట్టుకున్నామన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు చిగిరి శ్రీకాంత్, పెండ్లి మధుకర్, కుమ్మరి కిరణ్‌లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌లను పో లీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు.

సెపక్ తక్రా పోటీలకు ఏర్పాట్లు పూర్తి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా సభ్యులు

రెబ్బెన, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం గోలేటి సింగరేణి హైస్కూల్ మైదానంలో శని, ఆదివారాల్లో నిర్వహించే అండర్-14, అండర్-19 బాల బాలికల పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఒలింపిక్ వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్ నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ఉమ్మడి జిల్లా కన్వీనర్ మల్లేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల బాల బాలికలు పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఇక్కడ ఎంపికైన వారు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా జట్టు తరపున ఆడుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ మెంబర్, భాస్కర్, ఆర్.రామకృష్ణ, జి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

ఉద్యోగుల హక్కుల సాధనే ధ్యేయం


నియామకపత్రం అందిస్తున్న జనక్‌ప్రసాద్

మందమర్రిటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఉద్యోగుల హక్కుల సాధన కేవలం తమయూనియన్‌తోనే సాధ్యమని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ అన్నారు. మందమర్రి ఏరియాకు సంబంధించి పలువురు నాయకులకు శుక్రవారం పదవుల నియామక పత్రాలను అందించారు. కేకే ఓసీపీలో పనిచేస్తున్న సత్యనారాయణకు డిప్యూటి జనరల్ సెక్రటరీగా నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధికి పనిచేసిన వారికి పదవులు ఇవ్వనున్నామని చెప్పారు. మందమర్రి ఏరియాలో యూనియన్ బలోపేతం కోసం పనిచేస్తున్న సత్యనారాయణ, మరికొందరు నాయకులకు పదవులు ఇచ్చామని అన్నారు. సొంతింటి కళ నెరవేరుస్తామని, మారుపేర్లు మార్పు చేయిస్తామని, ఇన్‌కంటాక్స్ రద్దు చేయిస్తామని చెప్పిన గుర్తింపు సంఘం ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, నాయకులు దేవి భూమయ్య, మిట్ట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పనితీరు మెరుగు పరుచుకోవాలి



అధికారిని సన్మానిస్తున్న ఇన్‌చార్జి జీఎం రాజేందర్

శ్రీరాంపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): వర్క్‌షాపు పనితీరును మెరుగు పర్చుకోవాలని కార్పొరేట్ జీఎం(వర్క్‌షాప్స్, ఎనర్జీ మేనేజ్‌మెంట్) కె శ్రీనివాసులు అన్నారు. శ్రీరాంపూర్‌కు వచ్చిన ఆయనను శుక్రవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం రాజేందర్ ఆయనను సన్మానించారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ వర్క్‌షాపు పనితీరును మెరుగు పర్చుకోవాలన్నారు. ఏరియాలో అన్ని గనులకు అవసరమైన పంపు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అన్ని కాలనీలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని,అవసరమైతే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. రక్షణ పరికరాలు ధరించి పని స్థలాల్లోకి వెళ్లాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఏరియా వర్క్‌షాపును సందర్శించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణారావు, ఇందారం ఓసీపీ పీవో ఏవీ రెడ్డి, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం రవీందర్, ఏరియా స్టోర్స్ డీజీఎం మల్లయ్య, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, కార్పొరేట్ ఎస్ఈ నరేంద్ర కుమార్, ఆర్‌కే 7 గ్రూప్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడి ఆత్మహత్య

- తనపై తప్పుడు కేసులు పెట్టారని మనస్తాపం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆందోళన


ఏట మధుకర్ (ఫైల్)

వేమనపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): 'రాజకీయంగా నన్ను ఎదుర్కొలేకపోయారు. అకారణంగా తనపై తప్పుడు కేసులు బనాయించారు. నా చావుకు కాంగ్రెస్ నాయకులు సంతోష్, గాలి మధు, కమల అనే మహిళ కారణం. నా కుటుంబానికి పార్టీ అండగా ఉండాలి. నా చావుకు కారణమైన వారిని శిక్షించాలి'.. ఇదీ వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఏట మధుకర్ (47) రాసిన సూసైడ్ నోట్ సారాంశం. తప్పుడు కేసులు పెట్టి వేధించడంతో మనస్థాపానికి గురైన మధుకర్ శుక్రవారం ఉదయం నీల్వాయి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధుకర్ ఆత్మహత్యతో నీల్వాయి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండలంలోని నీల్వాయి గ్రామానికి చెందిన ఏట మధుకర్‌కు ఓ మహిళకు ఇటీవల గ్రామంలో జరిగిన సద్దుల బతుకమ్మ రోజున గొడవ జరిగింది. ఈ గొడవలో సదరు మహిళ కులం పేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏట మధుకర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ క్రమంలో బుధవారం పోలీ సులు విచారణ జరిపి మధుకర్‌పై కేసు నమోదు చేశారు. అన్యాయంగా తనపై కేసు బనాయించడంతో మనస్థాపానికి గురై శుక్రవారం చెట్టు కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మధుకర్ ఆత్మహత్యకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని, వారిని అరెస్టు చేసేంత వరకు మృతదేహాన్ని తరలించేది లేదని కుటుంబీకులు, గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, నియోజకవర్గ ఇన్ చార్జి కొయ్యల ఏమాజీ, నాయకులు దుర్గం అశోక్, బీఆర్ఎస్ నాయకులు కోలి వేణుమాధవ్‌రావు, పురాణం లక్ష్మీకాంత్, లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పోలీ సులు ఎంత సముదాయించినా పరిస్థితి అదుపు లోకి రాలేదు. చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది పోలీ సులు సంఘ టన స్థలానికి చేరుకుని బందోబస్తు నిర్వహించారు. ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో నాయకులు, కార్యకర్తలు శాంతించారు.


మధుకర్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ బన్సీలాల్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మంత్రిని విమర్శిస్తే సహించేది లేదు


మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మందమర్రిటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి విమర్శిస్తే సహించేది లేదనియూత్ కాంగ్రెస్ నాయకులు సట్ల సంతోష్, మూడారపు శేఖర్, ఆకారం రమేష్‌లు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చెన్నూరులో తమ నాయకున్ని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. బాల్క సుమన్ నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, మంత్రి అయినా తర్వాత ఇంకా అభివృద్ధి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకుల నాటకాలను ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రిగా రాష్ట్రంతో పాటు నియోజకవర్గానికి మంత్రి వివేక్‌వెంకటస్వామి కృషి చేస్తున్నారన్నారు. పార్టీలో ఉంటూ మంత్రిని విమర్శిస్తే ఊరుకునేది లేదని తెలిపారు. పార్టీ నచ్చకపోతే రాజీనామా చేసి మాట్లాడాలన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఏ ఎన్నికల్లో అయినా బీఆర్ఎస్ గెలవదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌నే గెలిపిస్తారన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సమావేశంలో నాయకులు సొత్కు ఉదయ్, రాయబారపు కిరణ్, జావిద్‌ఖాన్, రమేష్, వేణు, బాచి తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆటో ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుచిత్ర ఫంక్షన్‌హాలులో ఆటో రాష్ట్ర జేఏసీ ప్రణాళిక చైర్మన్ గాజుల ముకేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొట్ట మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడితో పాటు 55 మంది సభ్యులతో కూడిన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ముకేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతి నెల రూ. 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌పీని పరిశీలించి.. సూచనలు చేసి..


జీఎం సీహెచ్‌పీ కార్పొరేట్ రామ్మూర్తిని సన్మానిస్తున్న అధికారులు

రెబ్బెన, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాలో గోలేటి సీహెచ్‌పీని శుక్రవారం జీఎం సీహెచ్‌పీ కార్పొరేట్ రామ్మూర్తి పరిశీలించి అధికారులకు రవాణా, నాణ్యత విషయంలో సూచనలు ఇచ్చారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. ఆయనను జీఎం ఎం విజయభాస్కర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి, డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీల బాకీ కార్డుల విడుదల

నస్పూర్, అక్టోంబరు 10 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ హామీల బాకీ కార్డులను నస్పూర్‌లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు విడదల చేశారు. ఈ సం దర్భంగా విజిత్ కుమార్ మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు మాయ మాటలు చెప్పి అడ్డగోలు హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి ఇచ్చిన తర్వాత హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బిల్లుల కోసం ఎదురు చూపులు

కాసిపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల గ్రహణం వెక్కిరిస్తోంది. మొదటి విడతలో బేస్‌మెంట్ లెవెల్‌లో కట్టుకున్న ఇళ్లకు కొంత మందికి బిల్లులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. టెక్నికల్ సమస్య ఉందని చెబుతున్న అధికారులు 15 రోజులు గడిచినా ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు త్వరగా చెల్లిస్తే తాము ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.


కోమటిచేనులో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇల్లు



హరిత రిసార్ట్‌లోని కాటేజీలు



స్వాగతం పలుకుతున్న తపాల్‌పూర్ చెక్ పోస్టు



కవ్వాల్ అటవీ ప్రాంతం

చూసొద్దామా.. కవ్వాల్

ప్రకృతి ప్రేమికులకు స్వాగతం పలుకుతున్న పచ్చని అడవి.. జంతువులు

సఫారీలు పర్యటనకు అనుమతులు జారీ

జన్నారం, అక్టోబరు10 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్‌టైగర్ జోన్ అంటేనే (అభయారణ్యం) ప్రకృతి ప్రేమికులకు కనులవిందుగా నిలుస్తోంది. ఈ వర్షాకాలంలో అటవీ ప్రాంతం పూర్తి స్థాయిలో పచ్చచీర కట్టుకున్న ప్రకృతిలా వన్య ప్రాణులకు స్వేచ్ఛగా తిరిగే స్వర్గంలా కనిపించేది కవ్వాల. కవ్వాల్ అభయరణ్యంగుండా ప్రయాణిస్తుంటే ఓ పక్క పచ్చదనం మరో పక్క పారుతున్న సెలయేళ్ల చప్పుళ్లు, మరోపక్క పక్షుల కూతలు వన్యప్రాణుల అరుపులు ప్రకృతి ప్రేమికులను మైమరిపిస్తుంటాయి. వీటిని వీక్షించేందుకు దేశ నలుమూలలే కాకుండా విదేశాల్లో కూడ పర్యాటకులు తరలి వచ్చేందుకు ఆసక్తి చూపుతుంటారు. వీరి కోసం అందుబాటులో ఎకోటూరిజం అటవీశాక ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

అడవిలో మొదలైన సఫారి...

కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్‌లో మూడు నెలలుగా అడవిలో వన్య ప్రాణుల సంతానోత్పత్తి(మేటింగ్ సమయం) ఉండడంతో అక్టోబరు 1వ తేదీ వరకు అడవిలోకి వాహనాలు, జన సంచారం లేకుండా కట్టుదిట్టమైన ఆంక్షలు పెట్టి వన్యప్రాణులకు స్వేచ్ఛగా తిరిగేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అక్టోబరు 1 నుంచి అడవిలోకి సఫారీలు వెళ్లేందుకు అనుమతులు ఇస్తూ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో అడవిలో సంచరించే వన్య ప్రాణులను ప్రత్యేక్షంగా చూసేందుకు, అటవీ ప్రాంతాన్ని ఆస్వాదించేందుకు దూర, సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. హరిత రిసార్టు, అటవీశాఖ ఆధ్వర్యంలో సఫారీలను ఏర్పాటు చేశారు.

పరిగెత్తే వన్యప్రాణులు..

కనుసొంపుగా అటవీ వీక్షణ...

అటవీశాఖ, హరితరిసార్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సఫారీలు సుమారు 35 కిలోమీటర్ల మేర ఈ అటవీ ప్రాంతం గేట్1 గోండు గూడెం నుంచి బయలుదేరగా దట్టమైన అటవీప్రాంతంలోని ప్రధాన కెనాల్ మీదుగా ప్రయాణం మొదలవుతుంది. ఈ ప్రయాణంలో స్వేచ్ఛగా పరుగెత్తే వన్యప్రాణులు, అడ పాదడపా కనిపించే క్రూర మృగాలతో పాటు దుప్పులు, జింకలు అడవి పందులు, చిరుతలు వంటి వన్య ప్రాణులు ప్రత్యేక్షంగా కనిపిస్తాయి.

ప్యాకేజీలు ఇలా..

హరిత రిసార్ట్‌లోని కాపేజీలలో సోమవారం నుంచి గురువారం వరకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఏసీ రూం రూ.1890, నాన్ ఏసీ రూంలు రూ.1155, నాన్ ఏసీగార్మెంట్రి రూ.2500, శుక్ర, శని, ఆ దివారాల్లో ఏసీ రూంలు రూ.2100, నాన్ ఏసీ 1260, నాన్ ఏసీ గార్మెంటరి రూ.3వేలు ఉన్నాయి.

ఆసక్తి చూపుతున్న బర్డ్‌వాచ్ పర్యాటకులు..

ప్రతి సంవత్సరం కవ్వాల్ టైగర్ జోన్‌లోకి కొత్త కొత్త పక్షి జాతులు వస్తూ వెళ్తుం డడమే కాకుండా స్థానికంగా పక్షల జాతులు అధికంగా ఉండడంతో బర్డ్‌వాచ్ కోసం పక్షి ప్రేమికు లు కవ్వాల అటవీ ప్రాంతం లో గడుపుతూ పక్షుల కేరిం తలు, కూతలు వినేందుకు ఆసక్తి చూపుతుంటారు ఉద యం తెల్లవారుజామున పక్షులను వీక్షేందుకు ఆసక్తి చూపుతుండడంతో ప్రతి సంవ త్సరం పర్యాటకుల సంఖ్య పెరు గుతూనే ఉంది.

వసతుల కల్పనలో ముందుంటాం...



వీరేంద్ర కుమార్, మేనేజర్

కవ్వాల్ టైగర్‌జోన్‌లో వీక్షించేం దుకు వచ్చే పర్యాటకుల కోసం వసతి కల్పనలో ముందుం టాం. వచ్చే పర్యాటకులు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. వచ్చిన తరు వాత కూడ బుక్ చేసేందుకు తాము కూడా సహకరిస్తుంటాం. ప్రతి పర్యాటకుడికి సహాయ పడేలా కృషి చేస్తాం.

ఆతిథ్యమిస్తున్న హరిత రిసార్ట్..

కవ్వాల టైగర్‌జోన్‌లోని అటవీ ప్రాంతాన్ని వీక్షించేందుకు వచ్చే పర్యాటకుల కోసం హరితరిసార్ట్ ఎప్పుడు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. ముఖ్యంగా పర్యాటకులకు అటవీప్రాంతంలో ఉన్న నిద్రపోతున్న విధంగా ఆహ్లాదాన్ని కల్పించేందుకు ఇక్కడి అటవీశాఖ అధికారులు, హరిత రిసార్ట్ సిబ్బంది చర్యలు చేపట్టారు. అన్నిరకాల వసతులు కల్పిస్తూ భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. దీంతో పాటు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కడెం హరిత రిసార్ట్‌వద్ద కూడ కడెం ప్రాజెక్టులో బోటింగ్ ఉండడంతో అక్కడ వెళ్లి బస చేసేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు.



జంగిల్ సఫారీ ప్యాకేజీ ఇలా...

కవ్వాల్ టైగర్ జోన్‌లోని అటవీ డివిజన్‌లో జంగిల్ సఫారీ ద్వారా అటవీ ప్రాంతంలో తిరిగేందుకు జంగిల్ సఫారీ సోమవారం నుంచి గురువారం వరకు ఆరుగురు సభ్యులకు రూ.3500, అదనపు సభ్యుడికి రూ. 500తో పాటు శుక్ర, శని, ఆదివారాల్లో ఆరుగురికి రూ. 4వేలు, అదనపు సభ్యుడికి రూ.500 నిర్ణయించారు. ఉదయం 6.30గంటల నుంచి8.30గంటల వరకు, 9.30 గంటల నుంచి 11.30గంటల వరకు, మధ్యాహ్నం 3.30గంటల నుంచి 5.30గంటల వరకు మూడు విడ తలుగా జంగిల్ సఫారీ ఉంటుంది. పర్యాటకులు 9440337315, 7382619071 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కోటపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పీఎంశ్రీ మోడల్ స్కూల్, కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం చెబుతూ రెండవ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, రెండవ సంవత్సరం విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మొదటి సంవత్సరం విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు డ్యాన్సులు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్,పీడీ

కాసిపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ లక్ష్మణ్, పీడీ బాబురావు శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ గత నెల 18న ఆసిఫాబాద్‌కుంరబీం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థినీలు లావణ్య, అక్షితలు మెరుగైన ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు ఈ నెల 10 నుంచి 12 వరకు సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం విద్యార్థినీలను డీఐఈవో అంజయ్య, సిబ్బంది అభినందించారు.

బీమా కుటుంబానికి ధీమాను ఇస్తుంది



మృతుడి కుటుంబానికి చెక్కు అందిస్తున్న బ్యాంకు అధికారులు

కాసిపేట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఒక వ్యక్తి బీమాను నమ్ముకుని బీమాచేస్తే ఆ కుటుంబానికి ఎంతో ధీమాను ఇస్తుందని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ పూసర్ల కిరణ్‌కుమార్ అన్నారు. పల్లంగూడకు చెందిన వెడ్మ కిషన్‌ప్రమాదవశాత్తూ విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా శుక్రవారం ఎస్‌బీఐ లైఫ్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి దేవాపూర్‌లో రూ.10.10 లక్షల బీమా చెక్కును అందించారు. ఆయన మాట్లాడుతూ వెడ్మ కిషన్ ఎస్‌బీఐ లైఫ్ ద్వారా పాలసీ చేశారన్నారు. యజమానిని కోల్పోయిన కుటుంబం అన్ని విధాలుగా నష్టపోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని పాలసీ చేయించుకోవడం ద్వారా అనుకోని పరిస్థితుల్లో బీమా పొందొచ్చని, తద్వారా కుటుంబానికి ఆర్థికంగా సహాయపడినవారమవుతామన్నారు. మృతుడి తల్లి బూదుబాయి, భార్య వెడ్మ సుమలతకు చెక్కును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ బ్యాంకు మేనజర్ చాహకటి యాదవ్‌రావు, బ్యాంకు సిబ్బంది సాయి ప్రీతం, ఓరియంట్ హెచ్‌ఆర్ జీఎం ఆనంద్‌కులకర్ణి, గిరిజన సంఘాల నాయకుడు జంగు, హన్మంతు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం హమాలివాడలో భక్తాంజనేయ స్వామి షిరిడీ స్థాయి దేవస్థానంలో సంకట హర చతుర్థి సందర్భంగా శుక్రవారం గణేషుడికి షోడోపచార ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్య లో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంగం సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేయండి

చెన్నూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : వినియోగ దారులకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఉత్తమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు నిరంతరం విద్యుత్ అందించేం దుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా తక్షణమే స్పందించి మరమ్మతులు చేయాలన్నారు. అలాగే ఎల్‌సీ తీసుకునే సమయంలో ప్రతి ఒక్క ఉద్యోగి నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈ కైసర్, ఏడీఈ బాలకృష్ణ, ఏఈ శ్రీనివాస్, లైన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లకు మరమ్మతులు

మండలంలోని నాగాపూర్ గ్రామంలోని పంట పొలాలకు నీరందించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మొరా యించడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా శుక్రవా రం విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ రాజమల్లు, లైన్‌మెన్ సురేష్‌లు ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టి బాగు చేశారు. దీంతో రైతులు తమ పంట పొలాలు ఎండిపోవని నీరందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. సిబ్బంది రాజు, బాపు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఈ ఉత్తమ్‌కుమార్

మద్యం టెండర్లకు స్పందన కరువు..

(5వ పేజీ తరువాయి)

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 14 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. గత మద్యం పాలసీలో గడువు ముగిసే సమయానికి జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో మొత్తం 2242 దరఖాస్తులు రాగా, ఈసారి మిగిలిన పది రోజుల్లో వ్యాపారుల నుంచి అదే స్థాయి లో స్పందన వచ్చి, అంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయా...? అన్న సందేహాలు నెలకొన్నాయి.

'కోడ్' కూయడమే కారణమా...?

మద్యం షాపులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించ డం, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడం కొంచం అటూ ఇటుగా ఒకేసారి జరిగిపోయాయి. వైన్ షాపుల నోటిఫికేషన్ గత నెల 25న విడుదలకాగా, ఎన్నికల షెడ్యూల్ అదే నెల 29న జారీ అయింది. దీంతో అదే రోజు నుంచి మోడల్ కండక్ట్ కోడ్ అమల్లోకి వచ్చింది. కోడ్ కారణంగా రూ. 50 మించి నగదు వెంట తీసుకెళ్లడం కుదరదు. వైన్ షాపు టెండర్లకు రూ. 3 లక్షల రుసుం చెల్లించాల్సింది. ఈ క్రమంలో అంత మొత్తం ఒకేసారి తీసుకెళ్లడం కష్టసాధ్యంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ఒకవేళ నగదు పట్టుబడితే రిస్క్‌లో పడతా మన్న భావనతో వ్యాపారులు మద్యం షాపులకు దరఖాస్తు చేసేందుకు వెనుకంజ వేసినట్లు అధికారులు భావిస్తున్నారు. మరోవైపు మద్యం షాపులకు డ్రా నిర్ణయించిన 23వ తేదీనే మొదటి విడుత ఎన్నికలకు షెడ్యూల్ జారీ అయింది. దీంతో ఆశించిన మేర వ్యా పారుల నుంచి స్పందన లేదనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. దీంతో ఇకమీదట మద్యం షాపుల టెండర్లు ఊపందుకుంటాయనే ప్రచారం జరుగుతోంది.

గంజాయి పెంచినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు

జైపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా చేసిన , మొక్కలు పెంచినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జైపూర్ ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రామారావుపేట గ్రామంలో బొద్దున సత్యనారాయణ అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నాడనే సమాచారం మేరకు అతని ఇంటికి వెళ్లి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు సత్యనారాయణను జుడిషియల్ రిమాండ్ నిమిత్తం చెన్నూరు కోర్టులో హాజరు పరిచామన్నారు. గంజాయి తాగడం వల్ల యువత భవిష్యత్ నాశనం అవుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేసినా, విక్రయించినా, పెంచినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా గంజాయి పెంచినా, రవాణా చేసినా వారి సమాచారంను పోలీసులకు తెలియజేయాలన్నారు.

పంటల పరిశీలన

భీమారం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : దాంపూర్, ధర్మారం గ్రామాల్లో వరి పంట పొలాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి సుధాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరి పంటలో ఆకుచుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు, బ్యాక్టీరియా ఎండు తెగులు గమనించినట్లు రైతులకు తెలిపారు. వీటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. ఆయన వెంట ఏఈవో అరుణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నస్పూర్, అక్టోంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలోని ఆర్‌కే-6 విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు అంతరాయం ఉంటుందని ఏఈ రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల సంఘ మల్లయ్యపల్లె, శ్యాంనగర్, లక్ష్మీనగర్, సుభాష్ నగర్, గాంధీనగర్, కృష్ణా కాలనీ, శ్రీరాంపూర్ కాలనీ, ఆర్‌కే-6 గుడిసెలు ఏరియాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

తాండూర్ : రేచిని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రేచిని, అన్నారం, బారేపల్లి, గంపలపల్లి, అచ్చలా పూర్, కొమ్ముగూడెం, గోపాల్‌నగర్, గోపాలరావు గ్రామాల్లో విద్యుత్ కరెంటు ఉండ దని తెలిపారు.

హాజీపూర్: మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా హాజీపూర్, టికానాపల్లి, దొనబండ, పెద్దంపేట, బుద్దిపల్లి, కొండాపూర్, కర్ణమామిడి, పడ్తన్‌పల్లి, కొండపల్లి, రాంపూర్, ధర్మారం, గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు.

మందమర్రిరూరల్ : అందుగులపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీసీ ఐక్యవేదిక నాయకులు రాస్తారోకో

భీమారం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో శుక్రవారం భీమారం మండల కేంద్రంలోని రహదారిపై బీసీ ఐక్యవేదిక నాయకులు రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకోవడానికి రెడ్డి జాగృతి నేతలు ప్రయత్నించడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి ధర్నాకు ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. అలాగే బీసీలకు మద్దతుగా మండల కేంద్రంలోని కిరాణం దుకాణాలు, ఫెర్టిలైజర్ షాపులు, హోటళ్లు, ప్రైవేటు పాఠశాలలు బంద్ పాటించాయి. నాయకులు లచ్చన్న, నరేందర్, మల్లేష్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

పింఛన్ ఇప్పించండి సారూ..

శ్రీరాంపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : తన భర్త పెన్షన్ తనకు ఇప్పించాలని కోరుతూ బాధిత మహిళ సింగరేణి అధికారులను వేడుకుంటోంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... పుల్యాల ఓదెలు ఇందారం 1ఏ గనిలో ట్రామర్‌గా పని చేసేవాడు. అనారోగ్యం కారణంగా 2001లో గోల్డెన్ హ్యాండ్ షేక్ తీసుకున్నాడు. అనంతరం 2024 సెప్టెంబరులో మరణించాడు. పుల్యాల ఓదెలు మరణాంతరం ఆయన భార్య అయిన ఓదమ్మ కు పింఛన్ రావాల్సి ఉంది. ఇందుకోసం ఆమె శ్రీరాంపూర్‌లోని జీఎం కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. అయితే కొన్ని నెలలు గడుస్తున్నా పింఛన్ రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతోంది. తన భర్తకు సంబంధించిన ఫైల్ ఎక్కడో ఉందని, దొరకడం లేదని స్థాకులు చెప్తూ సంబంధిత అధికారులు తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. తనకు ఎలాంటి ఆస్తి పాస్తులు లేవని పింఛన్ వస్తేనే గడుస్తుందని కన్నీటి పర్యంతమవుతోంది. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, కొన్ని నెలలుగా బాధిత మహిళను కార్యాలయం చుట్టూ అధికారులు తిప్పుకుంటున్నారన్నారు. దరఖాస్తు ఇచ్చినప్పటికీ ఫైల్ దొరకడం లే దని చెప్పడం దారుణ మన్నారు. తాను స్వయంగా పీఎఫ్ కార్యాలయంలో తెలుసుకోగా, తమకు గత 27 తేదీన ఫైల్ వచ్చిందని చెప్పారన్నారు. అధికారులు త్వరగా స్పందించి ఓదమ్మ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.



బాధితురాలు ఓదమ్మ

సింగరేణి స్థలం కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి,అక్టోబరు10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పద్మశాలి వెనుకాల ఉన్న సింగరేణి స్థలం కబ్జాకాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మందమర్రి ఏరియా జీఎంకు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్‌వైస్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ కొందరు సంఘంగా ఏర్పడి సింగరేణి స్థలం కబ్జా చేయడానికి కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి స్థలాన్ని సంఘం పేరుతో కబ్జా చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కోట్ల రూపాయల విలువల గల సింగరేణి స్థలాన్ని కాపాడాలని పేర్కొన్నారు. అలాగే సింగరేణి స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని పూర్తి స్థాయిలో కూల్చివేసి సింగరేణి ఆధీనంలోకి తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగాం మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, పట్టణ కార్యదర్శి రాజమౌళి, నాయకులు తిరుపతి, రాజేశ్, రత్నం రాజం, ఐలన్న, రమేశ్‌లు పాల్గొన్నారు.



జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఉచిత కంటి ఆపరేషన్‌లు

చెన్నూరు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : బండారి రాజేశ్వరి ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూరు, కోటపల్లి మండలానికి చెందిన 20 మంది నిరుపేదకు ఉచిత కంటి ఆపరేషన్‌లు నిర్వహించారు. ట్రస్టు వ్యవస్థాపకు లు, డాక్టర్ బండారి లక్ష్మణ్ ఆపరేషన్‌లు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ట్రస్టు ఆధ్వర్యంలో వందలాది మందికి కంటి ఆపరేషన్‌లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు అందించాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : కారుణ్య నియామక ప్రక్రియలో భాగంగా ఉద్యోగం పొందిన వారికి నియామక ఉత్తర్వులు అందించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అయిన వారి వారసులు 300కు పైగా ఉన్నారని, వారికి ఏడు నెలలుగా ఉత్తర్వులు ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల నియమావళి పేరుతో జాప్యం చేయడం సరికాదన్నారు. అలాగే మెడికల్ రివ్యూకు పంపిన వారికి మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ విధానంలో మెడికల్ ఫిట్ అయిన వారికి వెంటనే అర్డర్లు ఇవ్వాలని కోరారు.



- ఈ ఏడాది అధిక వర్షాలతో పంటలపై తీవ్ర ప్రభావం
- సీసీఐ కఠినమైన నిబంధనలతో మద్దతు దక్కడం గగనమే
- కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతుల్లో ఆందోళన
- త్వరలోనే పంట కొనుగోళ్లకు అధికారుల ఏర్పాట్లు



ఎర్రబారుతున్న పత్తి పంట

దిగుబడిపై దిగాలు.. ధరపైనే ఆశలు

చింతలమానేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పత్తి పంటకు ఈ ఏడాది ప్రతి కూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. దిగుబడులు భారీగా తగ్గి పోవడంతో రైతులు దిగాలు పడుతున్నారు. మద్దతు ధర పైననే భారీగా ఆశలు పెట్టుకుంటున్నారు. జిల్లాలో ని రైతులు ప్రధానంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. నల్లరేగడి నేలలకు అనువైన పంట కావడంతో రైతులు అధికంగా పత్తి పంటనే సాగు చేస్తున్నారు. ఈ ఏడాదివ వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగి కనిపిస్తుంది. కానీ చేతికి వచ్చే దశలో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట ఎరుపు బారిపోయి జౌకు పట్టి పోతుంది. దీంతో దిగుబడులపై తీవ్రప్రభావం పడుతుందని రైతులు వాపోతున్నారు.

● సాధారణ సాగు విస్తీర్ణం..

జిల్లాలో సాధారణ పంటల సాగు విస్తీర్ణం 4.6 లక్షల ఎకరాలు. కాగా ఇందులో అత్యధికంగా 3.5 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతోంది. ఇప్పుడిప్పుడే పంట దిగు బడులు చేతికి వస్తున్నాయి. దీంతో పత్తి కొనుగోళ్లను ప్రారంభించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి పంటను కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే కొనుగోళ్లను ప్రారంభించేందుకు అవకాశం ఉంది. ఈ సారి పత్తి మద్దతు ధర క్వింటాళులకు రూ.8110గా ప్రభుత్వం నిర్ణయించింది. కానీ పంట నాణ్యత, తేమ శాతం, అంతార్జతీయ మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో మద్దతు ధర దక్కడం గగనమేనన్న అభిప్రాయాలున్నాయి.

● భారీ వర్షాలతో..

ఈ వానాకాలలో భారీ వర్షాలతో పత్తి పంటపై తీవ్ర ప్రభావం పడుతుంది. అధిక తేమతో కాత పూత నేలరాలుతుంది. చేతికొచ్చిన పత్తి నలుపు బారి నాణ్యత లేకుండా పోతుంది. పత్తి కాయల నాణ్యత దెబ్బతినడంతో ధరలు పడిపోయే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబరు 7 వరకు జిల్లాలో అత్యధిక వర్షాపాతం నమోదయింది. జిల్లాలో నల్లరే గడి నేలలే అధికగా ఉన్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు నల్లరేగడి నేలల్లో అధిక తేమ పంట ఏపుగా పెరిగి పోయి కలుపు నివారణకు అవకాశం లేక పోవడంతో పత్తి పంటను కలు మొక్కలు కప్పేస్తున్నాయి. ఎకరానికి కనీసం 5 నుంచి 6 క్వింటాళ్ల వరకైనా దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. కాగా ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతుల్లో ఆందోళన నెలకొన్నది.

● తేమతో ధరల్లో కోతలు..

సీసీఐ విధిస్తున్న కఠినమైన నిబంధనలతో పత్తి రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. ముఖ్యంగా తేమ శాతం పేరిట ధరల్లో కోతలు పెట్టడంతో రైతు లకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. 8 నుంచి 12 తేమ శాతం ఉన్న పత్తిని మాత్రమే సీసీఐ కొను గోలు చేస్తుంది. 8 శాతం తమ ఉన్న పత్తికి రూ.8, 110 మద్దతు ధరను చెల్లిస్తున్నది. అపైగా ఒక్కో పాయిం ట్‌కు రూ.8,110 గత ఐదేళ్లగా పెరిగిన మద్దతు ధరలను పరిశీలిస్తే గరిష్ఠంగా రూ.2281 మాత్రమే పెరిగింది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులతో ఏ ఒక్క రైతుకు మద్దతు ధర దక్కడం కష్టంగానే కనిపిస్తోంది. ఎందుకు కంటే అక్టోబరు నుంచి జనవరి వరకు తేమ అధికంగా ఉండడంతో మద్దతు ధర దక్కే అవకాశమే ఉండ దు. అలాగే తేమ, నాణ్యత పేరిట సీసీఐ కొనుగోళ్లకు కొర్రీలు పెట్టడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి పంటను అమ్ముకొనే పరిస్థితి ఎదురవుతుంది. కాగా ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్ లో క్వింటాలు పత్తికి రూ.5 వేల నుంచి రూ.7 వేల లోపే ధర పలుకుతోంది. దీంతో పత్తి రైతులు భారీగా నష్ట పోతున్నారు.

వ్యాపారులు అనుమతులు పొందాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండగను పురస్కరించుకొని సరైన అనుమతులు పొంది తాత్కాలిక బాణా సంచా విక్రయ దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో సంబంధిత శాఖల అనుమతి లేకుండా ఎవరు బాణా సంచాను విక్రయించకూడదని చెప్పారు. బాణా సంచా అమ్మకాల కోసం తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేయడానికి అనుమతి కోస సంబంధిత ప్రతిపాదనలను సబ్ కలెక్టర్, ఆర్డీవో కార్యాలయానికి దీపావలి పండగుకు కనీసం ఒక వారం ముందుగా పంపించాలని తెలిపారు. సరైన అనుమతి లేకుండా బాణాసంచాను విక్రయించినట్లయితే తీవ్రంగా పరిగణిస్తామని చెప్పారు. ఈ విషయంలో ఆయా మండలాల తహసీల్దార్‌లు బాధ్యత వహించాలని తెలిపారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కృష్ణమూర్తి

రెబ్బెన, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): క్రీడా పోటీల ద్వారా పలు ప్రాంతాల, వ్యక్తుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి అన్నారు. డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ, క్రీడాకారులు సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు ప్రకాష్ రావు, ఏఐటీయూసీ నాయకులు రాజేష్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, పీడీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

సిర్పూర్(టి), అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్న రైతులు ఉదయం కార్యాలయం తెరవక ముందే పెద్ద ఎత్తున క్యూ కట్టారు. అధికారులు ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం పత్రాలు తీసుకుని యూరియా పంపిణీ చేశారు. సరైన పత్రాలు లేక పోవడంతో కొంత మంది వెనుతిరిగి వెళ్లి పోయారు. ఇదిలా ఉండగా జూలై నుంచి అక్టోబరు వరకు మూడు నెలల వరకు మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఇండెంట్ ప్రకారం మొత్తం 68 లారీలు వచ్చాయి. ఇందులో ఒక్కో లారీలో 444 బస్తాలకు గాను ఇప్పటి వరకు 27,528 బస్తాలు పంపిణీ చేశామని సహకార సంఘం సిబ్బంది తెలిపారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

కెరమెరి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు తమ మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకుని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో ఫోన్లను గుర్తించి శుక్రవారం బాధితులకు అందజేశారు. మోడి గ్రామానికి చెందిన ఆత్రం భుజంగరావు, కరంజీవాడకు చెందిన గోవింద్‌రావు, కేస్లాగూడకు చెందిన కుంరం చిత్రులకు ఫోన్లు పోలీసులు అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి



డ్రామా ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలని జిల్లా సైన్స్ అధికారి మధుకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సైన్స్ డ్రామా పోటీలు అలంరించాయి. మానవ జాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతిక అనే అంశంపై వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను మెప్పించారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఆసిఫాబాద్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా సైన్స్ అధికారి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విజేతలుగా నిలిచిన జన్కాపూర్ పాఠశాల విద్యార్థులను వారి గైడ్ టీచర్ రాజేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్, కార్యక్రమ సమన్వయకర్త ధర్మపురి వెంకటే శ్వర్లు, న్యాయనిర్ణేతలు రమేశ్, శ్రీలక్ష్మి, గైడ్ టీచర్ రాజేష్ పాల్గొన్నారు.

వెంపల్లిలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

సిర్పూర్(టి), అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలంలోని వెంపల్లి గ్రామంలో శుక్రవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ, గ్రామంలో వంద మొక్కలు వరకు నాటినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహం, లెక్చరర్లు దేవేందర్, వెంకటేశం, అసిస్టెంట్ ప్రొఫెసర్ శారద, , కరీం, సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఒత్తిడిని అధిగమించాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ పాల్గొని మాట్లాడారు. వేగవంతమైన జీవితంలో మానసిక ప్రశాంతత ఎంతో అవసరం అన్నారు. మానసికంగా ప్రశాంతంగా ఉంటే ఒత్తిడి అధి గమించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. దీని వల్ల అనుకున్న లక్ష్యాలను సాధించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాయిలక్ష్మి, రవీందర్, అనూష, ప్రొఫెసర్ కిరణ్, లీగల్ హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసిపాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. జిల్లా కేంద్రంలోని చైతన్య డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. బాలాల సంరక్షణ చట్టాలు ఉన్నాయని వాటిపై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమకు ఏమైనా ఇబ్బందులు కలిగినట్ట్యలితే 15100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఎటువంటి న్యాయపం ామైన సలహా అవసరమైనా తమను సంప్రదిం చవచ్చని సూచించారు. విద్యార్థి దశలో చెడును స్వీకరించ కూడదని, ఎక్కడైనా మంచి ఉంటే దానిని అనుసరించాలన్నారు. యువత సన్మానంలో నడువాలని సూచించారు. అనంతరం కళాశాల సిబ్బందిని ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాం డెంట్ రాజశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శారద, జెండర్ స్పెషలిస్ట్ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోన ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీఎంవో ఉద్దవ్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడా నికి ఉపాధ్యాయులు కృత్యాధార విద్యను విద్యార్థులకు అందించాలని, సయ యసారణి, విద్యా క్యాలెండర్ కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. బడీడు పిల్లలను పాఠశాల్లో చేర్పించాల న్నారు. ప్రతీ నెల మూడో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఏసీఎంవో ఉద్దవ్ అన్నారు. పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. మెరుగైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏసీఎం వో సూచించారు. సమావేశంలో ఆర్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పిటిషన్ వెనక్కి తీసుకోవాలి



రెడ్డి జాగృతి నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రెడ్డి జాగృతి సభ్యులు వెంటనే బీసీ రిజర్వేషన్ పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేశ్ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేశ్ మాట్లాడుతూ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. పిటిషన్ వేసిన వారిని రాష్ట్రం నుంచి వెల్లగొడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర కీలకమని చెప్పారు. తమ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదని తెలిపారు. పిటిషన్ వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ప్రణయ్‌రాధిక, సుప్రజా, మంగ, మారుతి, కిరణ్, లహుకుమార్, వెంకటేష్, నాందేవ్ పాల్గొన్నారు.

నేడు ఏఐసీసీ పరిశీలకుడి రాక

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎంపిక కోసం శనివారం ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ నరేష్‌కుమార్ రానున్నట్లు డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు తెలిపారు. డీసీసీ అధ్యక్ష పదవికి ఆశావహులు తమ బయోడేటా పత్రంతో డీసీసీ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): దేశ అత్యున్నత్త న్యాయస్థానం సుప్రీం కోర్ట న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఈ దాడి భారత రాజ్యాంగపైన, భారత వ్యవస్థపైన జరిగిన దాడిగా భావిస్తూ దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిందితుడి వెనక ఏ ఏ కుల శక్తులు, ఏ మత శక్తులు ఉన్నాయో వాటిని కూడా గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 13న కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, సత్యానారాయణ, శ్రీశైలం, మహేష్, రాజయ్య, శంకర్, విజయ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొనసాగుతున్న హాస్టల్ వర్కర్ల దీక్షలు



మాట్లాడుతున్న హాస్టల్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్

ఆసిఫాబాద్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హాస్టల్ వర్కర్లు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నాటికి 29వ రోజుకు చేరుకన్నాయి. దీక్షలకు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డెయిలీవేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే డిమాండ్ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమాచారి, శ్యాంరావు, కోటయ్య, కలమ, శశికళ, పుష్ప, బిజ్జుబాయి, శంకర్, తిరుపతి, సదాశివ్, రమేశ్, శివరాం, యమున, లత, బాపన్న తదితరులు పాల్గొన్నారు.

ఆశావహుల్లో నైరాశ్యం

- కోర్టు స్టేతో నిలిచిన స్థానిక సంస్థల ఎన్నికలు
- గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం

వాంకిడి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసిన నేపథ్యంలో ప్రధాన పార్టీల కేడర్‌తో పాటు ఆశావహుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. పంచాయతీ పాలకవర్గాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తయి ఏడాదిన్నర కాలం గడిచింది. సుదీర్ఘ కాలంగా ఎన్నికల కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో విడుదల చేసింది. దీంతో బీసీ వర్గాలకు దక్కే స్థానాల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుదని ఆశావహులు భావించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల మొదటి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో గురువారం ఉదయం మొదటి విడల ఎన్నికలు ఉన్న మండాలాల్లో సందడి నెలకొంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న ఆశావాహుల్లో కొందరు ఎంపీడీవో, రైతు వేదికలకు వెళ్లి ఉత్సహంగా నామినేన్లు కూడా దాఖలు చేశారు. పంచాయతీ, పరిషత్తు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు జారీ చేసిన జీవో 9పై హైకోర్టు గురువారం సాయంత్రం స్టే ఇవ్వడంతో ఆశావాహులు నిరాశాకు గురయ్యారు. స్థానిక ఎన్నికలు జరుగుతాయని చాలా మంది ఆశావహులు ఇప్పటికే మద్దతు కూడగట్టడం ప్రారం భించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో మరింత ఉత్సాహం చూపారు. గురువారం నామినేషన్ల దాఖలుకు అంతా సిద్ధం చేసుకున్నారు. పలువురు నామినే షన్లు వేశారు. హైకోర్టు నాలుగు వారాలు స్టే ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగింది. ఏడాదికి పైగా ఎన్నికలకోసం ఎంతో ఆశగా ఎదురుచూసినవారు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. దీంతో గ్రామాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొన్నది.

బాలింతలు,గర్భిణులు, పోషకాహారం తీసుకోవాలి

రెబ్బెన, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బాలింతలు, గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. రెబ్బెన మండలం కొండపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ రక్తహీనత తలెత్త కుండా పోషకాహరం తీసుకో వాలని చెప్పారు. అంగన్‌వాడీ సిబ్బంది గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిర క్షణకు సూచనలు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.